रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. 5=00 *Paise*
మూల్యము : రూ. 5=00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | १२ नवम्बार, २००७/३० असवीयुजा | खण्ड १४ |
| No. 1 | New Delhi | Monday | 12 November, 2007/30 Aashviuja | Vol. 14 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 12 నవంబర్, 2007/30 ఆశ్వీయుజ | సంపుటము 14 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 5th June, 2007/20 Adika Jaista, 1929 Sarvajith

The Translations in Telugu of the following Acts namely:-

(1) The Poisons Acts, 1919 (Act No. 12 of 1919); (2) The Maternity Benefit Act, 1961 (Act No. 53 of 1961); (3) The Contempts of Court Act, 1971 (Act No. 70 of 1971); (4) The Cable Television Networks Act, 1995 (Act No. 7 of 1995) and (5) The Technological Development Board Act, 1995 (Act No. 44 of 1995) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) విషముల చట్టము, 1919 (1919 లోని 12వ చట్టము); (2) ప్రసూతి ప్రయోజన చట్టము, 1961 (1961 లోని 53వ చట్టము); (3) న్యాయస్థాన ధిక్కార చట్టము, 1971 (1971 లోని 70వ చట్టము); (4) కేబులు టెలివిజన్ నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) చట్టము, 1995 (1995 లోని 7వ చట్టము) మరియు (5) సాంకేతిక విజ్ఞానాభివృద్ధి బోర్డు చట్టము, 1995 (1995 లోని 44వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# సాంకేతిక విజ్ఞానాభివృద్ధి బోర్డు చట్టము, 1995

## (1995 లోని 44వ చట్టము)

(16 డిసెంబరు, 1995)

దేశీయ సాంకేతిక విజ్ఞానమును అభివృద్ధిపరచుటకు మరియు దానిని వాణిజ్య పరంగా వినియోగించుటకు మరియు దిగుమతి చేసుకొనబడిన సాంకేతిక విజ్ఞానమును విస్తృతంగా దేశీయ అవసరాలకు అనుకులానుసరణ చేసికొని వినియోగించుకొనుటకై ప్రయత్నిస్తున్న పారిశ్రామిక సంస్థలకు మరియు ఇతర ఏజెన్సీలకు ఈక్విటీ మూలధనమును లేదా ఏదేని ఇతర ఆర్థిక సహాయము చేయుటకై బోర్డును ఏర్పాటు చేయడానికి మరియు దానికి సంబంధించిన లేక అనుషంగికమైన విషయముల కొరకును నిబంధనలు చేయుటకైన చట్టము.

భారత ప్రజారాజ్యము యొక్క నలుబది అరవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము - I

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును సాంకేతిక విజ్ఞానాభివృద్ధి బోర్డు చట్టము, 1995 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, కేంద్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా అధికారిక రాజపత్రములో నియతము చేయునట్టి తేదీన *అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) ".బోర్డు" అనగా, 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటు చేయబడిన సాంకేతిక విజ్ఞానాభివృద్ధి బోర్డు, అని అర్థము;

(బి) "ఛైర్‌పర్సన్" అనగా, బోర్డు యొక్క ఛైర్‌పర్సన్, అని అర్థము;

(సి) "నిధి" అనగా, 9వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద సాంకేతిక విజ్ఞానాభివృద్ధి మరియు వినియోగము కొరకు ఏర్పాటు చేయబడిన నిధి, అని అర్థము;

(డి) "సభ్యుడు" అనగా, బోర్డు యొక్క సభ్యుడు అని అర్థము మరియు ఇందులో ఛైర్‌పర్సన్ చేరియుండును;

(ఇ) "విహిత" అనగా, ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన, అని అర్థము;

(ఎఫ్) "కార్యదర్శి" అనగా, 4వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన బోర్డు యొక్క కార్యదర్శి, అని అర్థము;

---

*1-9-1996 (ఎస్.ఓ.602 (ఈ), తేదీ 29-8-1996 (ప్రకారం);

1986 లోని 32వ చట్టము.

(జి) ఈ చట్టములో ఉపయోగింపబడి నిర్వచింపబడని పదములు మరియు పదబంధములు, పరిశోధన మరియు అభివృద్ధి సెస్సు చట్టము, 1986లో నిర్వచింపబడి, ఆ చట్టములో వరుసగా వాటికి ఈయబడిన అర్థములనే కలిగియుండును.

## అధ్యాయము - 2

## సాంకేతిక విజ్ఞానాభివృద్ధి బోర్డు

బోర్డు ఏర్పాటు మరియు నమోదు.

3. (1) కేంద్ర ప్రభుత్వము, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము "సాంకేతిక విజ్ఞానాభివృద్ధి బోర్డు" అని పిలువబడు బోర్డు నొకదానిని ఏర్పాటు చేయవలెను.

(2) బోర్డు, పైన తెలిపిన పేరుతో శాశ్వత ఉత్తరాధికారమును, సామాన్య మొహరును కలిగియుండి నిగమ నికాయముగా ఉండును. అది ఈ చట్టపు నిబంధనలకు లోబడి, కాంట్రాక్టు కుదుర్చుకొనుటకు అధికారమును కలిగియుండును మరియు సదరు పేరుతో అది దావా చేయవచ్చును మరియు దానిపై దావా వేయబడవచ్చును.

(3) బోర్డు, ఈ క్రింది సభ్యులతో కూడియుండవలెను, వారెవరనగా:-

(ఎ) శాస్త్ర సాంకేతిక విజ్ఞాన విషయములను నిర్వహించుచున్న మంత్రిత్వశాఖ లేక కేంద్ర ప్రభుత్వ విభాగపు ఇన్‌ఛార్జ్ కార్యదర్శి — పదవిరీత్యా ఛైర్‌పర్సన్;

(బి) శాస్త్రీయ మరియు పారిశ్రామిక పరిశోధనను నిర్వహించుచున్న మంత్రిత్వశాఖ లేక కేంద్ర ప్రభుత్వ విభాగపు ఇన్‌ఛార్జ్ కార్యదర్శి — పదవిరీత్యా సభ్యుడు;

(సి) ఆర్థిక (వ్యయము)ను నిర్వహించుచున్న మంత్రిత్వ శాఖ లేక కేంద్ర ప్రభుత్వ విభాగపు ఇన్‌ఛార్జ్ కార్యదర్శి — పదవిరీత్యా సభ్యుడు;

(డి) రక్షణ, పరిశోధన మరియు అభివృద్ధి విషయములను నిర్వహించుచున్న మంత్రిత్వశాఖ లేక కేంద్ర ప్రభుత్వ విభాగపు ఇన్‌ఛార్జ్ కార్యదర్శి — పదవిరీత్యా సభ్యుడు;

(ఇ) పారిశ్రామిక అభివృద్ధి విషయములను నిర్వహించుచున్న మంత్రిత్వశాఖ లేక కేంద్ర ప్రభుత్వ విభాగపు ఇన్‌ఛార్జ్ కార్యదర్శి — పదవిరీత్యా సభ్యుడు;

(ఎఫ్) గ్రామీణాభివృద్ధి విషయములను నిర్వహించుచున్న మంత్రిత్వశాఖ లేక కేంద్ర ప్రభుత్వ విభాగపు ఇన్‌ఛార్జ్ కార్యదర్శి — పదవిరీత్యా సభ్యుడు;

(జి) సాంకేతిక విజ్ఞానాభివృద్ధి, మరియు వర్తింపు, బ్యాంకింగ్, మరియు ఆర్థిక రంగము, పారిశ్రామిక, వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి రంగములలో అనుభవము కలిగియున్నట్టి వ్యక్తులలో నుండి నలుగురు వ్యక్తులకు మించకుండ విహితపరచబడునట్టి విధముగా కేంద్ర ప్రభుత్వముచే నియమించబడునట్టి వ్యక్తులు; మరియు — పదవిరీత్యా సభ్యుడు;

(హెచ్) బోర్డు కార్యదర్శి — పదవిరీత్యా సభ్యుడు.

(4) ఉప-పరిచ్ఛేదము (3) యొక్క ఖండము (బి)లో నిర్దిష్టపరచిన సభ్యుల పదవీ కాలావధి మరియు ఇతర సేవా షరతులు విహితపరచబడునట్టి విధముగా ఉండవలెను;

(5) ఛైర్‌పర్సన్, బోర్డు యొక్క సమావేశములకు అధ్యక్షత వహించుటతో పాటు,బోర్డు ద్వారా ఆయనకు ప్రత్యాయోజనము చేయబడునట్టి బోర్డు అధికారములు, కర్తవ్యములు మరియు విహితపరచబడునట్టి ఇతర అధికారములు, కర్తవ్యములను వినియోగించవలెను.

(6) ఈ క్రింది కారణములప్పై, అనగా:-

(ఎ) బోర్డులో ఏదేని ఖాళీ ఏర్పడినదను లేక దాని ఏర్పాటులో ఏదేని లోపమున్నదను;

(బి) బోర్డు సభ్యుడుగా పనిచేయుచున్న వ్యక్తి నియామకములో ఏదేని లోపమున్నదను;

(సి) బోర్డు ప్రక్రియలో విషయగతమైన యోగ్యతలను ప్రభావితము చేయునట్టి ఏదేని క్రమరాహిత్యము ఉన్నదను;

కారణ మాత్రముననే బోర్డు యొక్క చర్య లేక ప్రొసీడింగు ఏదియు శాసన మాన్యతను కోల్పోరాదు.

బోర్డు కార్యదర్శి ఇతర అధికారులు మరియు ఉద్యోగులు.

4. (1) బోర్డు, ఈ చట్టము క్రింది తన కృత్యములను సమర్థవంతముగ నిర్వర్తించుటకు అవసరమని భావించునట్టి కార్యదర్శి, ఇతర అధికారులు మరియు ఉద్యోగులను నియమించవచ్చును.

(2) బోర్డు కార్యదర్శి, ఇతర అధికారులు మరియు ఉద్యోగుల సేవా నిబంధనలు మరియు షరతులు వినియమముల ద్వారా నిర్ధారించబడునట్టి విధముగా ఉండవలెను.

బోర్డు యొక్క కమిటీలు.

5. (1) ఈ విషయంలో చేయబడిన నియమములకులోబడి, ఈ చట్టము క్రింద బోర్డు తన కర్తవ్యములను సమర్థవంతముగా నిర్వహించుటకు, మరియు కృత్యములను నిర్వర్తించుటకును అవసరమైనన్ని కమిటీలను నియమించవచ్చును.

(2) బోర్డు, తాము సబబని భావించునట్టి సంఖ్యలో బోర్డు సభ్యులు కానట్టి వ్యక్తులను ఉపపరిచ్ఛేదము (1) క్రింద నియమించబడిన ఏదేని కమిటీకి సభ్యులుగా కో-ఆప్టు చేసుకొనుటకు హక్కు కలిగియుండును, మరియు అట్లు కో-ఆప్టు చేసుకొనబడిన వ్యక్తి కమిటీ సమావేశములకు హాజరై కమిటీ ప్రొసీడింగులలో పాల్గొనుటకు హక్కు కలిగియుండును, అయితే, ఓటు వేయుటకు హక్కు కలిగియుండడు.

బోర్డు కృత్యములు.

6. బోర్డు,—

(ఎ) దేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని వాణిజ్యపరంగా వినియోగించుటకు ప్రయత్నించుచున్న లేక విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతమైన దేశీయ అవసరాలకు అనుసరించుచున్న పారిశ్రామిక సంస్థలకు మరియు ఇతర ఏజెన్సీలకు,

వినియమముల ద్వారా నిర్ధారించబడినట్టి షరతులకు లోబడి, ఈక్విటీ మూలధనమును లేక ఏదేని ఇతర ఆర్థిక సహాయమును సమకూర్చవచ్చును.

(బి) వాణిజ్యపరమైన అవసరాల కొరకు దేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధిపరచుటలో లేక విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించుటలో, నిమగ్నమైనట్టి, కేంద్ర ప్రభుత్వముచే గుర్తింపు పొందిన, పరిశోధన మరియు అభివృద్ధి సంస్థలకు ఆర్థిక సహాయమును సమకూర్చవచ్చును;

(సి) కేంద్ర ప్రభుత్వముచే దానికి అప్పగించబడినట్టి ఇతర కృత్యములను నిర్వర్తించవచ్చును.

## అధ్యాయము – 3

### ఆర్థిక సహాయము మంజూరు కొరకు దరఖాస్తు

ఆర్థిక సహాయము మొదలగు వాటి మంజూరు కొరకు దరఖాస్తు.

7. (1) 6వ పరిచ్ఛేదములో పేర్కొనిన ప్రయోజనముల నిమిత్తము ఆర్థిక సహాయము మంజూరు కొరకు విహితపరచబడునట్టి ప్రరూపములో బోర్డుకు దరఖాస్తు చేయవలెను.

(2) బోర్డు, దరఖాస్తును పరిశీలించిన మీదట మరియు అది అవసరమని భావించునట్టి పరిశీలన జరిపిన తరువాత లిఖితపూర్వకమైన ఉత్తరువు ద్వారా ఆర్థిక సహాయమును మంజూరు చేయవచ్చును లేదా దానిని తిరస్కరించవచ్చును:

అయితే, దరఖాస్తుదారుకు ఆకర్ణింపబడుటకు అవకాశము ఇచ్చిననే తప్ప మంజూరు ఏదియు తిరస్కరించబడరాదు.

## అధ్యాయము – 4

### ఆర్థిక లెక్కలు మరియు ఆడిటు

కేంద్ర ప్రభుత్వముచే గ్రాంటులు మరియు ఋణములు.

8. కేంద్ర ప్రభుత్వము, ఈ విషయములో పార్లమెంటు శాసనము ద్వారా తగు వినియోజనము చేసిన తరువాత, అవసరమని భావించునట్టి మొత్తములను గ్రాంటులు మరియు ఋణములుగా బోర్డుకు ఈయవచ్చును.

సాంకేతిక విజ్ఞానాభివృద్ధి మరియు వినియోగము కొరకు నిధి.

9. (1) సాంకేతిక విజ్ఞానాభివృద్ధి మరియు వినియోగ నిధి అని పిలువబడు నిధి నొకదానిని ఏర్పాటు చేసి ఆ నిధికి —

(ఎ) 8వ పరిచ్ఛేదము క్రింద కేంద్ర ప్రభుత్వముచే బోర్డుకు ఈయబడిన ఏవేని గ్రాంటులు మరియు ఋణములను;

(బి) ఏదేని ఇతర వనరు నుండి బోర్డుచే స్వీకరించబడిన అన్ని మొత్తములను;

(సి) నిధి నుండి మంజూరు చేయబడిన మొత్తముల విషయములో చేసిన వసూళ్లను; మరియు

(డి) నిధి నుండి పెట్టుబడి పెట్టిన మొత్తమునకు లభించిన ఏదేని ఆదాయమును —

జమచేయవలెను.

(2) నిధిని —

(ఎ) ఈ చట్టము ద్వారా ప్రాధికారమీయబడిన లక్ష్యములు మరియు ప్రయోజనముల కొరకైన ఖర్చులకు;

(బి) బోర్డు అధికారములు మరియు ఇతర ఉద్యోగుల జీతములు, భత్యములు మరియు ఇతర ఖర్చులకు; మరియు

(సి) ఈ చట్టము క్రింద తన కృత్యములను నిర్వర్తించుటలో బోర్డుకైన ఖర్చులకు —

వినియోగించవలెను.

10. ఈ చట్టము ప్రారంభమైన తేదీన మరియు ఆ తేదీ నుండి — స్వీకరించిన పైకములు మరియు దాయిత్వముల బదిలీ. 1986 లోని 32వ చట్టము. 1964 లోని 18వ చట్టము.

(ఎ) భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు చట్టము, 1964 లోని 14వ పరిచ్ఛేదము క్రింద ఆ బ్యాంకుచే స్థాపించబడిన అభివృద్ధి సహాయ నిధిలో భాగమైన పరిశోధన మరియు అభివృద్ధి సెస్సు చట్టము, 1986 లోని 5వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడి వెంచర్ క్యాపిటల్ ఫండులో జమ అయినట్టి పైకములన్నియు బోర్డుకు బదిలీ అయి దానియందు నిహితమగును;

(బి) అట్టి ప్రారంభమునకు అవ్యవహితపూర్వము అభివృద్ధి బ్యాంకుకు రావలసిన బకాయిల మొత్తములన్నియు బోర్డుకు బకాయియున్నట్లు భావించవలెను;

(సి) వెంచర్ క్యాపిటల్ ఫండు యొక్క ప్రయోజనముల కొరకు లేక దానికి సంబంధించి అట్టి ప్రారంభమునకు అవ్యవహితపూర్వము అభివృద్ధి బ్యాంకుచే లేక దానితో లేక దాని కొరకు చేయబడిన అన్ని అప్పులు, బాధ్యతలు మరియు దాయిత్వములు, కుదుర్చుకొనబడిన అన్ని కాంట్రాక్టులు లేక కరారులు మరియు చేయుటకు నియుక్తము చేయబడిన అన్ని విషయములు, నిర్వర్తించబడవలసిన పనులు, బోర్డుచే బోర్డుతో లేక బోర్డు కొరకు చేయబడినట్లు, కుదుర్చుకొనబడినట్లు లేక నిర్వర్తించబడినట్లు భావించవలెను; మరియు

(డి) అట్టి ప్రారంభమునకు అవ్యవహితపూర్వము అభివృద్ధి బ్యాంకుచే లేదా దాని పైన ప్రారంభింపబడిన అన్ని దావాలు మరియు ఇతర న్యాయిక ప్రొసీడింగులు బోర్డుచే లేదా దాని పైన కొనసాగించవచ్చును లేదా ప్రారంభించవచ్చును.

11. బోర్డు ప్రతి ఆర్థిక సంవత్సరములో అది అంచనా వేసిన రాబడులు మరియు వ్యయములను తెలియజేస్తూ విహితపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి సమయమున రాబోవు ఆర్థిక సంవత్సరము కొరకు బడ్జెటును తయారుచేసి దానిని కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను. బడ్జెటు.

వార్షిక నివేదిక.

12. బోర్డు ప్రతి ఆర్థిక సంవత్సరములో, గత ఆర్థిక సంవత్సరమునందు తన కార్యకలాపముల పూర్తి వివరములను తెలియజేయుచు విహితపరచబడునట్టి ప్రరూపములో మరియు అట్టి సమయమున వార్షిక నివేదికను తయారుచేయవలెను మరియు దాని ప్రతినొకదానిని కేంద్ర ప్రభుత్వమునకు సమర్పించవలెను.

లెక్కలు మరియు ఆడిటు.

13. (1) బోర్డు, సరియైన లెక్కలను ఇతర సంబంధిత రికార్డులను నిర్వహించవలెను, మరియు భారత కంపోట్రోలరు మరియు ఆడిటరు జనరలును సంప్రదించి కేంద్ర ప్రభుత్వము విహితపరచునట్టి ప్రరూపములో వార్షిక లెక్కల వివరణను తయారుచేయవలెను.

(2) భారత కంపోట్రోలరు మరియు ఆడిటరు జనరలు లేదా ఈ చట్టము క్రింద బోర్డు యొక్క లెక్కల ఆడిటుకు సంబంధించి అతనిచే నియమించబడిన ఎవరేని ఇతర వ్యక్తి, ప్రభుత్వ లెక్కల ఆడిటుకు సంబంధించి భారత కంపోట్రోలరు మరియు ఆడిటరు జనరలు కలిగియుండు హక్కులు మరియు విశేషాధికారములనే కలిగియుండును మరియు ప్రత్యేకించి అట్టి ఆడిటుకు సంబంధించి పుస్తకములు, లెక్కలు, సంబంధిత వోచర్లు, ఇతర దస్తావేజులు మరియు పత్రములను సమర్పించవలసినదని అభ్యర్థించుటకు మరియు ఈ చట్టము క్రింది బోర్డు కార్యాలయములలో దేనినైననూ తనిఖీ చేయుటకు హక్కు కలిగియుండును.

(3) బోర్డు లెక్కలు భారత కంపోట్రోలరు మరియు ఆడిటరు జనరలుచే వార్షికంగా ఆడిటు చేయబడవలెను మరియు అట్టి ఆడిటుకు సంబంధించి అయిన ఏదేని వ్యయమును బోర్డు భారత కంపోట్రోలరు మరియు ఆడిటరు జనరలుకు చెల్లింపవలెను.

(4) బోర్డు, ఆడిటరు నివేదికతోపాటుగా ఆడిటు చేయబడిన లెక్కల నకలును విహితపరచబడునట్టి తేదీకి ముందుగా కేంద్ర ప్రభుత్వమునకు అందజేయవలెను.

వార్షిక నివేదిక, ఆడిటరు నివేదికలను పార్లమెంటు సమక్షమున ఉంచవలసియుండుట.

14. కేంద్ర ప్రభుత్వము, వార్షిక నివేదిక మరియు ఆడిటరు నివేదిక అందిన తరువాత వాటిని సాధ్యమైనంత వెంటనే పార్లమెంటు యొక్క ప్రతియొక్క సదనము సమక్షమున ఉంచబడునట్లు చూడవలెను.

## అధ్యాయము - 5

## వివిధములు

బోర్డుకు సమర్పించవలసిన వివరణలు.

15. (1) పారిశ్రామిక సంస్థ లేక బోర్డు నుండి ఆర్థిక సహాయము పొందే సంస్థ వినియమములచే నిర్ధారించబడునట్టి ప్రరూపములోను మరియు అట్టి సమయములోను వివరణలను బోర్డుకు సమర్పించవలెను.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద దాఖలు చేయబడిన వివరణల యదార్థతను సరిచూచుటకుగాను, ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశించబడిన ఏదేని పారిశ్రామిక సంస్థ లేక సంస్థను ఎప్పుడైనను సందర్శించుటకు వీలుగా బోర్డు, ఒక అధికారికి ప్రాధికార మీయవచ్చును.

ఆదేశములను జారీచేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

16. (1) పైన పేర్కొనబడిన ఈ చట్టపు నిబంధనల యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండ, బోర్డు ఈ చట్టము క్రింద తన కృత్యములు మరియు కర్తవ్యములను నిర్వహించుటలో, విధానపరమైన సమస్యలపై కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు లిఖితపూర్వకముగా ఇచ్చునట్టి ఆదేశములకు బద్ధమై ఉండవలెను.

అయితే, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఏదేని ఆదేశములు ఇచ్చుటకు ముందు తన ఉద్దేశమును విన్నవించుకొనుటకు సాధ్యమైనంతవరకు బోర్డుకు అవకాశము ఇవ్వవలెను.

(2) సమస్య విధానపరమైనదా కాదా అనే విషయములో కేంద్ర ప్రభుత్వము యొక్క నిర్ణయము అంతిమమైనదై యుండవలెను.

బోర్డును రద్దు చేయుటకు కేంద్ర ప్రభుత్వ అధికారము.

17. (1) కేంద్ర ప్రభుత్వము ఎప్పుడైనను—

(ఎ) బోర్డు తీవ్రమైన అత్యవసర పరిస్థితి మూలంగా ఈ చట్టపు నిబంధనల ద్వారా లేక వాటి క్రింద విధించబడిన కృత్యములు మరియు కర్తవ్యములను నిర్వహించ లేకపోయుందని; లేక

(బి) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే జారీచేయబడిన ఏదేని ఆదేశమును పాటించుటలో లేదా ఈ చట్టపు నిబంధనల ద్వారా లేక వాటి క్రింద విధించిన కృత్యములు మరియు కర్తవ్యములను నిర్వహించుటలో బోర్డు తరచు వైఫల్యముచెంది తత్ఫలితంగా బోర్డు యొక్క ఆర్థిక పరిస్థితి మరియు పరిపాలన దిగజారిపోయినదని; లేక

(సి) ప్రజాహితము దృష్ట్యా అట్లు చేయుటకు అవసరమైన పరిస్థితులు ఏర్పడినవని అభిప్రాయపడినచో, కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా — అందులో నిర్దిష్టపరచినట్లుగా ఆరు మాసములకు మించనట్టి కాలావధితోపాటు బోర్డును రద్దు చేయవచ్చును.

(2) బోర్డును రద్దుచేస్తూ, ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచనను ప్రచురించిన మీదట,—

(ఎ) రద్దు తేదీ నుండి సభ్యులందరు తమతమ పదవుల నుండి వైదొలగవలెను;

(బి) ఈ చట్టపు నిబంధనల ద్వారా లేదా వాటి క్రింద, బోర్డుచే లేదా దాని తరఫున వినియోగించబడు లేదా నిర్వర్తించబడు అన్ని అధికారములు, కృత్యములు మరియు కర్తవ్యములను ఉప-పరిచ్ఛేదము (3) క్రింద బోర్డు తిరిగి ఏర్పాటు చేయబడునంతవరకు, కేంద్ర ప్రభుత్వము ఆదేశించునట్టి వ్యక్తిచే లేదా వ్యక్తులచే వినియోగించబడవలెను లేదా నిర్వర్తించబడవలెను.

(సి) బోర్డు కలిగియున్న లేదా నియంత్రణలోనున్న ఆస్తి అంతయు, ఉప-పరిచ్ఛేదము (3) క్రింద బోర్డు తిరిగి ఏర్పాటు చేయబడునంతవరకు, కేంద్ర ప్రభుత్వమునందు నిహితము కావలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేయబడిన అధిసూచనలో నిర్దిష్ట పరచబడినట్టి రద్దు కాలావధి ముగిసిన పిమ్మట, కేంద్ర ప్రభుత్వము క్రొత్తగా నియామకము చేయుట ద్వారా బోర్డును తిరిగి ఏర్పాటు చేయవచ్చును. అట్టి సందర్భములో ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఎ) క్రింద తమ పదవులను ఖాళీచేసిన ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులను నియామకము కొరకు అనర్హులైనట్లుగా భావించరాదు:

అయితే, కేంద్ర ప్రభుత్వము, రద్దు కాలావధి ముగియులోపల ఎప్పుడైననూ ఈ పరిచ్ఛేదము క్రింద చర్య తీసికొనవచ్చును.

(4) కేంద్ర ప్రభుత్వము ఉప-పరిచ్ఛేదము (1) క్రింద అధిసూచన జారీ చేయబడునట్లు మరియు ఈ పరిచ్ఛేదము క్రింద తీసికొనిన ఏదేని చర్య మరియు అట్టి చర్యకు దారితీసిన పరిస్థితులపై పూర్తి నివేదిక నొకదానిని సాధ్యమైనంత వెంటనే పార్లమెంటు యొక్క ప్రతియొక్క సదనము సమక్షమున ఉంచబడునట్లు చూడవలెను.

ప్రత్యాయోజనము.

18. బోర్డు వ్రాతమూలకమైన సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా అందులో నిర్దిష్టపరచబడునట్టి షరతులు మరియు పరిమితులు ఏవైనా ఉన్నచో వాటికి లోబడి, తాను అవసరమని భావించునట్టి (22వ పరిచ్ఛేదము క్రింది అధికారము మినహా) ఈ చట్టము క్రింది అధికారములు మరియు కృత్యములను ఛైర్‌పర్సన్‌కు లేదా ఎవరేని ఇతర సభ్యునికి లేదా బోర్డు యొక్క ఎవరేని అధికారికి ప్రత్యాయోజనము చేయవచ్చును.

బోర్డు సభ్యులు, అధికారులు మరియు ఉద్యోగులు పబ్లికు సేవకులుగా ఉండుట.

1860లో 45వ చట్టము.

19. ఈ చట్టము యొక్క నిబంధనల ననుసరించి వ్యవహరించునపుడు లేక అట్టి తాత్పర్యమిచ్చు విధంగా వ్యవహరించునపుడు బోర్డు సభ్యులు, అధికారులు ఇతర ఉద్యోగులందరూ భారత శిక్షా స్మృతిలోని 21వ పరిచ్ఛేదపు అర్థములో పబ్లికు సేవకులుగా భావించబడుదురు

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ.

20. ఈ చట్టము క్రింద లేక దాని క్రింద చేయబడిన నియమములు లేదా వినియమముల క్రింద సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికొరకైననూ ప్రభుత్వముపై లేక బోర్డుపై లేక దానిచే నియమించబడిన ఏదేని కమిటీపై లేక అట్టి బోర్డు లేక కమిటీలోని ఎవరేని సభ్యునిపై లేక ప్రభుత్వ లేక బోర్డు యొక్క ఎవరేని అధికారి లేదా ఉద్యోగిపై లేక ప్రభుత్వము లేదా బోర్డుచే ప్రాధికారమీయబడిన ఎవరేని ఇతర వ్యక్తిపై ఎట్టి అభియోగము లేక ఇతర శాసనబద్ధ చర్య తేబడరాదు.

నియమములు చేయుటకు కేంద్ర ప్రభుత్వమునకు అధికారము.

21. (1) ఈ చట్టపు నిబంధనలను నెరవేర్చుటకై, కేంద్ర ప్రభుత్వము అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) పైన పేర్కొనిన అధికారము యొక్క వ్యాపకతకు భంగం కలుగకుండా అట్టి నియమముల ద్వారా ఈ క్రింద పేర్కొనిన అన్ని లేక వాటిలో వేటి కొరకైనను నిబంధనలు చేయవచ్చును, అవేవనగా,—

(ఎ) 3వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (3)లో ఖండము (జి) క్రింద బోర్డు సభ్యుల సంఖ్య;

(బి) 3వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (4) క్రింద బోర్డు సభ్యుల పదవీ కాలావధి మరియు ఇతర సేవా షరతులు;

(సి) 3వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (5) క్రింద ఛైర్‌పర్సన్ యొక్క అధికారములు మరియు కర్తవ్యములు;

(డి) 5వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద కమిటీల ఏర్పాటు;

(ఇ) 7వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద దరఖాస్తు ప్రరూపము;

(ఎఫ్) 11వ పరిచ్ఛేదము క్రింద బోర్డు తన బడ్జెటును మరియు 12వ పరిచ్ఛేదము క్రింద తన వార్షిక నివేదికను తయారు చేయవలసిన ప్రరూపము మరియు అట్టి సమయము;

(జి) 15వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింది వార్షిక లెక్కల వివరణ ప్రరూపము మరియు ఆ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (4) క్రింద ఆడిటు చేయబడిన లెక్కల నకలు ప్రతిని కేంద్ర ప్రభుత్వమునకు ఏ తేదీ లోపుగా అందచేయవలెనో ఆ తేదీ;

(హెచ్) విహితపరచబడదగు లేక విహితపరచబడునట్టి లేదా నియమముల ద్వారా చేయబడదగు లేక చేయబడునట్టి నిబంధనలకు సంబంధించిన ఏదేని ఇతర విషయము.

22. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను నెరవేర్చుటక్కై, బోర్డు, కేంద్ర ప్రభుత్వ పూర్వామోదముతో, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా, సాధారణముగా ఈ చట్టమునకు మరియు నియమములకు సంగతముగా ఉండునట్టి వినియమములను చేయవచ్చును. వినియమములు చేయుటకు బోర్డు అధికారములు.

(2) ప్రత్యేకించియు, పైన పేర్కొనిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండను, అట్టి వినియమముల ద్వారా ఈ క్రింద పేర్కొనబడిన అన్ని లేక వాటిలో వేటి కొరకైనను నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) 4వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (2) క్రింద బోర్డు యొక్క కార్యదర్శి, ఇతర అధికారులు మరియు ఉద్యోగుల సేవా నిబంధనలు మరియు షరతులు;

(బి) 6వ పరిచ్ఛేదము యొక్క ఖండము (ఎ) క్రింద బోర్డు ఈక్విటీ మూలధనము సమకూర్చుటకు లోబడి ఉండవలసిన షరతులు;

(సి) 15వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (1) క్రింద బోర్డుకు సమర్పించవలసియున్న వివరణల ప్రరూపము మరియు అట్టి సమయము;

నియమములు మరియు వినియమములను పార్లమెంటు సమక్షమునందుంచ వలసియుండుట.

23. ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమము మరియు ప్రతి వినియమమును దానిని చేసిన పిమ్మట వీల్తైనంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములో ఉన్నప్పుడు, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక్క సదనము సమక్షమున ఉంచవలెను; ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములో గాని, వరుసగా వచ్చు రెండు లేక అంతకంటె ఎక్కువ అధివేశనములలో గాని చేరియుండ వచ్చును, మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెను వెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఆ నియమములో లేదా ఆ వినియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమము లేదా వినియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము లేదా వినియమము అట్లు మార్పు చేయబడిన ప్రరూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారంగా అది ఎట్టి ప్రభావాన్ని కలిగియుండదు. అయినప్పటికినీ, అట్టి ఏదేని మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము లేదా వినియమము క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగం కలిగించదు.

కె. చతుర్వేది,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.